www.aksharadarbar.com
బుధవారం 04, సెప్టెంబర్ 2024

అక్షర దర్బార్

voice of the people

తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :182 | పేజీలు : 05 | వెల : 05

దీప్తికి బ్రాంజ్..

- వరంగల్ బిడ్డ మరో ప్రపంచ రికార్డు
- 400 మీటర్ల టీ - 20 విభాగం ఫైనల్లో కాంస్య పతకం
- స్వగ్రామం కల్లెడలో హర్షాతిరేకాలు

04

బ్రిడ్జిని ప్రారంభించిన ఎమ్మెల్యే

- టేకుమట్ల - రాఘవరెడ్డిపేట మధ్య వాగుపై వంతెన పునఃనిర్మాణం
- రూ.4.70 కోట్లతో యుద్ధప్రాతిపదికన పనులు
- గత ఏడాది వరద ఉధృతితో కుంగిన వంతెన పిల్లర్లు

04

భయం గుప్పిట్లో.. బస్వాపూర్..!!

- దోపిడీ దొంగల ఘటన నుంచి తెరుకోని పల్లె జనం
- ఆచూకీ లేని ముసుగు దొంగలు
- మంకీ క్యాపులు ధరించే పరారైన వైనం
- పోలీసులకు ఛాలెంజ్ గా మారిన కేసు
- కీలకం కానున్న టవర్ డంప్ సిగ్నల్స్

05

మావోయిస్టు అగ్రనేత జగన్ మృతి

ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో నేలకొరిగిన తొలితరం నేత

04

- ముగిసిన 44ఏళ్ల ఉద్యమ ప్రస్థానం
- స్వస్థలం టేకులగూడెంలో విషాదఛాయలు
- 1980లో పీపుల్స్‌వార్‌లో చేరిక
- అంచెలంచెలుగా కేంద్ర కమిటీ స్థాయికి..

మావోయిస్టు అగ్రనేత, పార్టీ తొలితరం నాయకుడు మాచర్ల ఏసోబు అలియాస్ జగన్ అలియాస్ దాదా రణదేవ్ ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందాడు. కేంద్ర మిలిటరీ ఇంచార్జ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ బార్డర్ ఇన్చార్జిగా కొనసాగుతున్న రణదేవ్ స్వస్థలం హనుమకొండ జిల్లా కాజీపేట మండలం టేకులగూడెం గ్రామం. 1980వ సంవత్సరంలో పీపుల్స్‌వార్‌లో చేరిన ఆయన అంచెలంచెలుగా ఎదిగారు. కేంద్ర కమిటీలో కీలకస్థాయికి చేరుకున్నారు. ఈ క్రమంలో ఏసోబు పార్టీలో అనేక బాధ్యతలు నిర్వహించారు. పలు ఎన్ కౌంటర్ల నుంచి తప్పించుకున్నారు. తాజాగా బీజాపూర్, దంతెవాడ సరిహద్దులో మంగళవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో రణదేవ్ మృతి చెందినట్లుగా దంతవాడ ఎస్పీ బుధవారం తెలిపారు. రణదేవ్ భార్య మాచర్ల లక్ష్మక్క గతేడాది అనారోగ్యంతో మృతి చెందింది. రణదేవ్ మరణంతో ఆయన స్వస్థలం టేకులగూడెంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. ఛత్తీస్‌గఢ్ నుంచి టేకులగూడెంకు ఆయన మృతదేహాన్ని తీసుకువస్తున్నట్లు సమాచారం.

-అక్షరదర్బార్, హనుమకొండ

వెన్నులో వణుకు!

మానుకోటకు హైడ్రాలాంటి స్వతంత్ర సంస్థ !

- కలకలం రేపుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు
- కబ్జాదారులు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తిలేదని స్ట్రాంగ్ వార్నింగ్
- తాజా మాజీ ఎమ్మెల్యేతోపాటు అనుచరులవైపే అన్ని వేళ్లు...
- ఇప్పటికే వారిపై అనేక భూకబ్జా ఆరోపణలు ..
- చెరువులు, కుంటలను మింగారని, ప్రభుత్వ భూములను ఆక్రమించారని ఫిర్యాదులు
- పట్టణంలో ఇటీవల వరదలకు కబ్జాలే కారణమని జనం గగ్గోలు ..
- అక్రమణదారుల్లో మొదలైన గుబులు
- భవిష్యత్ పరిణామాలపై ప్రజల్లో తీవ్ర ఉత్కంఠ

02

అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసిన హైడ్రా సెగ మానుకోట జిల్లాను తాకనున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఆక్రమణదారుల గుండెల్లో గుబులు రేపుతున్న హైడ్రా... త్వరలోనే మానుకోటకు చేరనుందనే ప్రచారం జోరుగా సాగుతోంది. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో చెరువులు, నాళాల ఆక్రమణలపై కొరడా ఝులిపిస్తుండడంతో ఆ స్థాయిలోనే మహబూబాబాద్ జిల్లాలోనూ హైడ్రా ప్రవేశించడం ఖాయంగా కనిపిస్తోంది. ప్రత్యేకించి జిల్లా కేంద్రంలోని చెరువులు, కుంటల ఆక్రమణతోపాటు పెద్దఎత్తున ప్రభుత్వ భూములు కబ్జాకు గురైనట్లు గ తం నుంచీ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అంతేగాక ఆక్రమణలు కొన్ని కళ్ల కు కట్టినట్లు ప్రత్యక్షంగా కనిపిస్తున్నాయి. ఈనేపథ్యంలో భారీ వర్షాలు, వరద నష్టాల దరిమిలా మంగళవారం మానుకోటను సందర్శించిన సీఎం రేవంత్ రెడ్డి జిల్లా కేంద్రంలో చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్ అవుతున్నాయి. చెరువులు, కుంటలను ఆక్రమించిన వారు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తే లేదంటూ ఆయన స్ట్రాంగ్ వార్నింగ్ ఇవ్వడం తీవ్ర చర్చనీయాంశం అవుతోంది. మహబూబాబాద్ జిల్లాకు హైడ్రాలాంటి స్వతంత్ర సంస్థను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు కూడా సీఎం సంకేతాలు పంపడంతో కబ్జాదారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ముఖ్యంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పదేళ్లు అధికారం చెలాయించిన తాజా మాజీ ఎమ్మెల్యేతోపాటు ఆయన అనుచరులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నట్లు తెలుస్తోంది. మరోపక్క ఇటీవల జిల్లాకేంద్రంలో వచ్చిన వరదలకు కూడా ఆక్రమణలే కారణమని జనం గగ్గోలు పెడుతున్నారు. ఈ క్రమంలోనే అన్ని వేళ్లు వారివైపే చూపుతుండడంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని సదరు మాజీ ఎమ్మెల్యేతోపాటు ఆక్రమణదారులంతా హడలెత్తుతున్నట్లు సమాచారం. - అక్షర దర్బార్, మహబూబాబాద్

సుడిగాలి విధ్వంసం!

- మేడారం అడవుల్లో 500 ఎకరాల్లో నేలకొరిగిన చెట్లు
- ఘటనపై అటవీ శాఖ అధికారులతో మాట్లాడిన మంత్రి సీతక్క
- డ్రోన్ ద్వారా పరిశీలన
- లక్ష వరకు వృక్షాలు కూలడంపై విచారణకు ఆదేశం

04

మానుకోట జిల్లా రివ్యూలో భాగంగా మాట్లాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి(ఫైల్)

వెన్నులో వణుకు !

మానుకోటకు హైడ్రాలాంటి స్వతంత్ర సంస్థ !

- కలకలంరేపుతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు
- కబ్జాదారులు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తిలేదని స్ట్రాంగ్ వార్నింగ్
- తాజా మాజీ ఎమ్మెల్యేతోపాటు అనుచరులవైపే అన్ని వేళ్లు...
- ఇప్పటికే వారిపై అనేక భూకబ్జా ఆరోపణలు
- చెరువులు, కుంటలను మింగారని, ప్రభుత్వ భూములను ఆక్రమించారని ఫిర్యాదులు
- పట్టణంలో ఇటీవల వరదలకు కబ్జాలే కారణమని జనం గగ్గోలు ..
- అక్రమణదారుల్లో మొదలైన గుబులు
- భవిష్యత్ పరిణామాలపై ప్రజల్లో తీవ్ర ఉత్కంఠ

అక్షర దర్బార్, మహబూబాబాద్ :

అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఏర్పాటు చేసిన హైడ్రా సెగ మానుకోట జిల్లాను తాకనున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఆక్రమణదారుల గుండెల్లో గుబులు రేపుతున్న హైడ్రా... త్వరలోనే మానుకోటకు చేరనుందనే ప్రచారం జోరుగా సాగుతోంది. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో చెరువులు, నాళాల ఆక్రమణలపై కొరఢా ఝులిపిస్తుండడంతో ఆ స్థాయిలోనే మహబూబాబాద్ జిల్లాలోనూ హైడ్రా ప్రవేశించడం ఖాయంగా కనిపిస్తోంది. ప్రత్యేకించి జిల్లా కేంద్రంలోని చెరువులు, కుంటల ఆక్రమణతోపాటు పెద్దఎత్తున ప్రభుత్వ భూములు కబ్జాకు గురైనట్లు గతం నుంచీ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అంతేగాక ఆక్రమణలు కొన్ని కళ్లకు కట్టినట్లు ప్రత్యక్షంగా కనిపిస్తున్నాయి.

ఈనేపథ్యంలో భారీ వర్షాలు, వరద నష్టాల దరిమిలా మంగళవారం మానుకోటను సందర్శించిన సీఎం రేవంత్ రెడ్డి జిల్లా కేంద్రంలో చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్ అవుతున్నాయి. చెరువులు, కుంటలను ఆక్రమించిన వారు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తే లేదంటూ ఆయన స్ట్రాంగ్ వార్నింగ్ ఇవ్వడం తీవ్ర చర్చనీయాంశం అవుతోంది. మహబూబాబాద్ జిల్లాకు హైడ్రాలాంటి స్వతంత్ర సంస్థను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు కూడా సీఎం సంకేతాలు పంపడంతో కబ్జాదారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ముఖ్యంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పదేళ్లు అధికారం చెలాయించిన తాజా మాజీ ఎమ్మెల్యేతో పాటు ఆయన అనుచరులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నట్లు తెలుస్తోంది. మరోపక్క ఇటీవల జిల్లాకేంద్రంలో వచ్చిన వరదలకు కూడా ఆక్రమణలే కారణమని జనం గగ్గోలు పెడుతున్నారు. ఈక్రమంలోనే అన్ని వేళ్లు వారివైపే చూపుతుండడంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని సదరు మాజీ ఎమ్మెల్యేతోపాటు ఆక్రమణదారులంతా హడలెత్తుతున్నట్లు సమాచారం.

మాజీ ఎమ్మెల్యేపై భూకబ్జా ఆరోపణలు

మానుకోట తాజా మాజీ ఎమ్మెల్యేపై గతం నుంచే అనేక భూకబ్జా ఆరోపణలు ఉన్నాయి. పదేండ్లు అధికారం అడ్డంపెట్టుకొని అంతులేని అక్రమాలకు పాల్పడ్డాడనే విమర్శలు ఉన్నాయి. ముఖ్యంగా తన అనుచరులతో ఆయన కనబడిన ప్రభుత్వ, అసైన్డ్ భూములను కబ్జా చేసినట్లు విమర్శలు వెల్లువెత్తాయి. జిల్లా కేంద్రంలోని ఏ మూలన అసైన్డ్, ప్రభుత్వ, పట్టా భూములైనా ఆయన కన్ను పడితే ఖతమే అన్న ప్రచారమూ ఉంది. ఏ భూమైనా తాను అనుకున్న సర్వే నంబర్లు వేసి, రికార్డులను సైతం మార్చి, అధికారులను ప్రలోభాలతో లోబర్చుకొని, కుదరకపోతే భయభ్రాంతులకు గురిచేసైనా తన పనిని సులువుగా చేసుకుంటూ నియోజకవర్గం పరిధిలోని వందలాది ఎకరాలను కూడబెట్టినట్లు రాజకీయ, ప్రజాసంఘాల నుంచి ఫిర్యాదులు ఉన్నాయి. ఈక్రమంలోనే పట్టణంలోని చెరువులను, కుంటలను కూడా ఆ మాజీ ఎమ్మెల్యే చెరబట్టారని స్థానికులు ఆరోపిస్తున్నారు. పట్టణంలోని కురవి రోడ్ లో గల బంధం చెరువును మింగారని మండిపడుతున్నారు. పట్టణ శివారుతోపాటు పట్టణంలోని పలు చెరువులు, కుంటలను దర్జాగా కబ్జా చేయడంతోనే మొన్న వర్షాలకు భారీ వరదలు ముంచెత్తాయని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే గతంలో తమ భూములు లాక్కున్నాడంటూ బాధితులు ఆందోళనకు దిగిన సందర్భాలూ లేకపోలేదు. ఈక్రమంలోనే హైడ్రాలాంటి సంస్థ మానుకోటకు రావాలని, అక్రమ కట్టడాలను కూల్చివేయాలని, ఆక్రమణదారులను కఠినంగా శిక్షించాలని, కబ్జా చెరలో మగ్గుతున్న చెరువులు, కుంటలను పరిరక్షించాలని ప్రజల నుంచి డిమాండ్లు బలంగా వినిపిస్తున్నాయి.

నకిలీ సర్టిఫికెట్ల ముఠా

గుట్టు రట్టు

- వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు
- 8 మందిని అరెస్ట్ చేసిన మట్టెవాడ పోలీసులు
- వివరాలు వెల్లడించిన వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్

వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ నందిరాం నాయక్

అక్షరదర్బార్, వరంగల్: వరంగల్‌లో నకిలీ సర్టిఫికెట్ల ముఠా గుట్టు రట్టైంది. ఏకంగా తహసీల్దార్ సంతకం ఫోర్జరీ చేసి ఇంటి నుండే నకిలీ సర్టిఫికెట్లు తయారు చేస్తున్న కేటుగాళ్లను పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. తన సంతకం ఫోర్జరీ చేశారని ఇటీవల వరంగల్ ఎమ్మార్వో ఇక్బాల్ మట్టెవాడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో నమ్మలేని నిజాలు బయటపడ్డాయి. డబ్బులు ఇస్తే ఏ సర్టిఫికెట్ అయినా ఐదు నిమిషాల్లో తయారు చేస్తున్నట్లు గుర్తించారు. ఇప్పటి వరకు మొత్తం 8 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. పస్తం సతీష్, చక్రపాణి గోవిందు సతీష్, మహమ్మద్ అజారుద్దీన్, సయ్యద్ సాబీర్, మాకుల దామోదర్, కాసెట్టి కమలాకర్, సముద్రాల కిరణ్ కుమార్ అరెస్ట్ అయిన ఎనిమిది మంది ముఠాలో ఉన్నట్లు వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్ ప్రకటించారు. సిద్దయ్యపై విచారణ కొనసాగుతున్నట్లు ఆయన తెలిపారు. గోవిందు సతీష్ ఫోర్జరీ డాక్యుమెంట్లను తయారు చేయడానికి హనుమకొండ టైలరు స్ట్రీట్ కు చెందిన సముద్రాల కిరణ్ కుమార్ అనే వ్యక్తి వద్ద 15 ఏళ్ల క్రితం రబ్బర్ స్టాంపులు తయారు చేయించి వాటిని ఉపయోగించడం ద్వారా ఫోర్జరీ డాక్యుమెంట్లను తయారు చేస్తున్నట్లు తెలిపారు. వడ్డీ వ్యాపార లైసెన్సు, ఫ్యామిలీ సర్టిఫికెట్లు, ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు వంటి నకిలీ సర్టిఫికెట్లను ఈ ముఠా తయారు చేసినట్లు పేర్కొన్నారు. సర్టిఫికెట్లు తయారు చేయడానికి సహకరించిన డీటీపీ, స్టాంపు, సంతకం ఫోర్జరీ, దళారీతో పాటు నకిలీ సర్టిఫికెట్లు తీసుకున్న మరో నలుగురు అరెస్టయిన ముఠాలో ఉన్నట్లు ఏసీపీ వెల్లడించారు.

అధికారులను వివరాలు అడుగుతున్న ఎమ్మెల్యే రేవూరి

గురుకుల పాఠశాలలో

ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

ఎమ్మెల్యేకు సమస్యలను విన్నవించిన విద్యార్థులు

అక్షర దర్బార్, పరకాల : మల్లక్కపేట సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురుకుల హాస్టల్ పరిసరాలను పరిశీలించారు. డైనింగ్ హాల్, వంటగది, స్టోర్ రూమ్, ఆర్వో మినరల్ ప్లాంట్ ను పరిశీలించారు. విద్యార్థినులతో మాట్లాడి సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ లో జనరేటర్ లేక కరెంటు పోయినప్పుడల్లా ఇబ్బంది పడుతున్నామని, భవనాలు శిథిలావస్థలో ఉన్నాయని వర్షం పడితే బురదమయం అవుతుందని తరచూ పాములు వస్తున్నాయని, మినరల్ వాటర్ ప్లాంట్ సరిగా పనిచేయడం లేదని విద్యార్థినులు ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాలలో వసతులు కల్పిస్తానని హామీ ఇచ్చారు.

జోరుగా యూత్ ఎలక్షన్స్ ప్రచారం

అక్షర దర్బార్ దుగ్గొండి: దుగ్గొండి మండలంలోని బొబ్బరోనిపల్లె – బల్వంతాపురం గ్రామాల్లో మండల యూత్ అధ్యక్ష అభ్యర్థి కొత్తకొండ రవివర్మను అధిక మెజార్టీతో గెలిపించాలని యువజన నాయకులు కోరారు. కార్యక్రమంలో నాయకులు పెండ్లి లింగారెడ్డి, నర్సంపేట బ్లాక్ కాంగ్రేస్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ డ్యాగం శివాజీ, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుకినె నాగరాజు, బండారి ప్రకాష్, కొనుకటి రాజు, గొగ్గుర రమేష్, బూర్గుల మలహోరావు, ఏడాకుల శంకర్, రాజు, కార్తీక్, దినేష్, ప్రవీణ్, శ్రీకాంత్, ప్రవీణ్ పాల్గొన్నారు.

వర్ష బాధితులను ఆదుకుంటాం

- ఎవరూ ఆందోళన చెందవద్దు
- కేసముద్రం పర్యటనలో ఎమ్మెల్యే మురళి నాయక్

అక్షర దర్బార్,కేసముద్రం: నష్టపోయిన రైతులను, కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని, ఎవరూ అధైర్య పడొద్దని మానుకోట శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం కేసముద్రం మండలంలో ఎమ్మెల్యే పర్యటించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలను,రోడ్లను,ఇండ్లను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కురిసిన వర్షాలకు నష్టపోయిన రైతు కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. అనంతరం వెంకటగిరి రోడ్డును పరిశీలించారు. రోడ్డుకు సంబంధించిన మరమ్మత్తు పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఉప్పరపల్లి గ్రామంలో ఊర చెరువు కట్ట గండి పడటంతో దానిని పరిశీలించి తక్షణమే మరమ్మత్తు పనులను చేపట్టాలని అధికారులకు తెలిపారు. అనంతరం కేసముద్రం మండల కేంద్రంలోని రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద ఉన్న మోరిని ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు,

ధ్వంసమైన చెరువు కట్టను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

డీసీసి వైస్ ప్రెసిడెంట్ అంబటి మహేందర్ రెడ్డి, పీసీసీ సభ్యులు దస్రు నాయక్, బండారు వెంకన్న,బండారు దయాకర్,బట్టు శ్రీను, ముదిగిరి సాంబయ్య,సమ్మిగౌడ్,తరాల వీరేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరులో హైడ్రా తరహా డ్రైవ్ నిర్వహించాలి

సేవాలాల్ సేన మండల ఇంఛార్జీ సురేష్ నాయక్

అక్షర దర్బార్,తొర్రూరు: హైడ్రా తరహాలో తొర్రూరులో స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని సేవాలాల్ సేన తొర్రూరు మండల ఇంఛార్జీ జాటోత్ సురేష్ నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తొర్రూరు పట్టణ కేంద్రంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి కబ్జాకు గురైన తొర్రూరు పెద్దచెరువు, అన్నారం రోడ్డులోని దేవుడి మాన్యం భూములను పరిరక్షించాలని కోరారు. అదే విధంగా వరంగల్-విజయవాడ జాతీయ రహదారి సెంటర్ పాయింట్ నుండి 50 ఫీట్లుగా నిర్ణయిస్తే డీసీసీ బ్యాంకు సమీపంలో ఒక బిల్డింగ్ దగ్గర రెండు ఫీట్ల వెడల్పు తగ్గడంతో మరో చోట బిల్డింగ్ యాజమాన్యాలు కూడా తగ్గించాలని డిమాండ్ చేస్తున్న విషయాన్ని పాలకుర్తి ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్, కమిషనర్ లు తక్షణమే స్పందించి ఎవరి ఆంక్షలకు తలొగ్గకుండా నిష్పక్షపాతంగా రోడ్డు పనులు నిర్వహించాలని అన్నారు.

మరమ్మతు పనులు చేపడుతున్న సిబ్బంది

వెలికట్ట చెరువును పరిశీలించిన ఏఈ

అక్షర దర్బార్,తొర్రూరు: మండలంలోని వెలికట్ట గ్రామ ఊర చెరువు కరకట్ట బలహీనంగా ఉండి ప్రమాదకరంగా మారడంతో స్థానికుల సమాచారంతో బుధవారం నీటిపారుదల శాఖ ఏఈ శ్రీనివాసరావు, సిబ్బంది చెరువు కరకట్ట మరమ్మతు పనులు చేపట్టారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ నరసయ్య, పంచాయతీ కార్యదర్శి కోల ప్రభు, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ప్రతికంఠం దేవేందర్ రాజు, ఓబిసి కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల అధ్యక్షులు దీకొండ శ్రీనివాస్, నాయకులు కొమ్ము సోమన్న, కొమ్ము ప్రభాకర్, కొమ్ము కృష్ణ, కొమ్ము మల్లేష్, వీఆర్ఏ వెంకన్న, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

గుడాల కృష్ణమూర్తికి మాజీ ఎమ్మెల్యే నివాళి..

అక్షర దర్బార్,మహాదేవపూర్: మహాదేవపూర్ మాజీ సర్పంచ్ కాళేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ గుడాల కృష్ణమూర్తి పార్థివ దేహానికి బుధవారం మంథని మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పుట్ట మధుకర్ పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ఓదార్చే ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు, పార్టీ మహిళా డివిజన్ అధ్యక్షురాలు కేదారి గీతా బాయి, ఆన్కారి ప్రభాకర్,పెండ్యాల మనోహర్, ఆన్కారి ప్రకాష్, తోపాటు పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గణేష్ నవరాత్రులను

శాంతియుతంగా నిర్వహించాలి

- కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి
- మండప కమిటీలతో సమావేశం

అక్షర దర్బార్, మహదేవపూర్ : శాంతియుత వాతావరణం లో వినాయక నవరాత్రులను నిర్వహించుకోవాలని కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం మహాదేవపూర్ పోలీస్ స్టేషన్లో వినాయక మండపాల కమిటీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ శాంతియుత వాతావరణం లో నవరాత్రులను నిర్వహించుకోవాలని, మండపాల వివరాలను వెబ్సైట్లో పొందుపరచుకోవాలని డీజే లకు అనుమతి లేదని మైకులకు పర్మిషన్ తీసుకోవాలని మండపాల వద్ద ఇద్దరు పెద్దవాళ్లు రాత్రిపూట ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భద్రతా వాతావరణం లో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని, ఇలాంటి గొడవలు లేకుండా గణపతి నవరాత్రులు జరుపుకోవాలని ఏదైనా ఇబ్బందులు జరిగితే పోలీసు వారికి తెలియజేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ సిఐ రామచంద్రరావు, ఎస్సై పవన్ కుమార్ తో పాటు వినాయక మండపాల కమిటీలు నిర్వాహకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి

మట్టి గణపతులను పూజించాలి

తొర్రూరు ఎస్సై గొలముడి ఉపేందర్

అక్షర దర్బార్,తొర్రూరు: పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను పూజించాలని తొర్రూరు ఎస్సై గొలముడి ఉపేందర్ అన్నారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాల పోస్టర్ ను ఎస్సై చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మట్టితో చేసిన విగ్రహాలను పూజించి చెరువులు కలుషితం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన తెలిపారు. రసాయనాలతో కూడిన విగ్రహాలు పూజించి జలాశయాల్లో నిమజ్జనం చేయడం వల్ల కాలుష్యానికి గురై జలాల్లో నివసించే జీవరాసులు మనుగడ కష్టమవుతుందని అన్నారు. అనంతరం మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు సిరికొండ విక్రమ్ కుమార్, ప్రభుత్వ

వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎస్సై ఉపేందర్

కళాశాల అధ్యాపకుడు మర్సకట్ల అనిల్, టీయూడబ్ల్యూజే 143 ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షుడు దేవరకొండ క్రిష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. పర్యావరణం పరిరక్షణలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్లను ఆవిష్కరించడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రాజేష్, చరణ్, రాజు, సాయి, ఓంజీ, నందీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

కోనోకార్పస్ చెట్లను తొలగించాలి

అక్షర దర్బార్, కాటారం : కాటారం మండలంలోని రేగులగూడెంలో ప్రమాదకర కోనోకార్పస్ చెట్లను తొలగించాలని కాంగ్రెస్ నాయకుడు మొగిలి రాజు కుమార్ కోరారు. ఈ మేరకు బుధవారం కాటారం తహసీల్దార్ నాగరాజుకు వినతి పత్రాన్ని అందించాడు. ఈ సందర్బంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రాణంతకరమైన కోనో కార్బస్ చెట్ల నుండి వచ్చే గాలిని పీల్చడం వల్ల ప్రజలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని, అధికారులు స్పందించి తక్షణమే చెట్లను తొలగించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మంత్రి విజయరాజు, మంత్రి ప్రభాకర్ పాల్గొన్నారు.

వరద బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుంది

అక్షర దర్బార్, నర్సంపేట : భారీ వర్షాలకు నష్టపోయిన బాధితులందరినీ ప్రభుత్వం ఆదుకుంటుందని నర్సంపేట 15వ వార్డు కౌన్సిలర్ ఓట్స్ అంజలి అశోక్ అన్నారు. బుధవారం నర్సంపేట పట్టణంలో ఇటీవల వర్షాలకు కూలిపోయిన ఇళ్లను పరిశీలించి బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా అంజలి అశోక్ మాట్లాడుతూ నర్సంపేటలో జరిగిన నష్టాన్ని ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నారని అన్నారు. వర్షాలకు ఇల్లు కోల్పోయిన వారికి వెంటనే పునరావాసం కల్పించి వసతులను అందించాలని ఎమ్మెల్యే సూచించినట్లు ఆమె తెలిపారు. ఇల్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు అందించేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని తెలిపారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గాంధీ వెంకట్ రెడ్డి

అక్షర దర్బార్,కేసముద్రం: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన రైతులను,కుటుంబాలను ప్రభుత్వమే ఆదుకోవాలని బీజేపీ కేసముద్రం మండల ప్రధాన కార్యదర్శి గాంధీ వెంకట్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బుధవారం మాట్లాడుతూ.. భారీ వర్షాలతో కేసముద్రం మండలంలో భారీ ఆస్తి నష్టం, పంట నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన ప్రతి ఒక్కరికి తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారాన్ని అందించాలని తెలిపారు. కబ్జాలకు గురైన కాలువలను వాడుకలోకి తేవాలన్నారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

మన దీప్తికి బ్రాంజ్

- వరంగల్ బిడ్డ మరో ప్రపంచ రికార్డు
- 400 మీటర్ల టీ - 20 విభాగం ఫైనల్లో కాంస్య పతకం
- స్వగ్రామం కల్లెడలో పండుగ వాతావరణం



అక్షరదర్బార్, వరంగల్ : వరంగల్ జిల్లాకు చెందిన యువ అథ్లెట్ దీప్తి జివాంజీ మరో అరుదైన రికార్డు నెలకొల్పారు. పారీస్ పారాలింపిక్స్‌లో తెలుగు తేజం దీప్తి జివాంజి చరిత్ర సృష్టించారు. పారా లింపిక్స్ హిస్టరీలో పతకం సాధించిన తొలి తెలుగు క్రీడాకారిణిగా రికార్డులకెక్కారు. బుధవారం రాత్రి జరిగిన 400 మీటర్ల టీ – 20 విభాగం ఫైనల్లో దీప్తి 55.82 సెకన్లలో లక్ష్యాన్ని చేరుకుని మూడో స్థానంలో నిలిచారు. దీంతో ఆమెకు కాంస్య పతకం లభించింది. గత మే నెలలో జపాన్‌లోని కోబ్‌లో జరిగిన ప్రతిష్మాత్మక పారా అథ్లెటిక్స్ మహిళల 400 మీటర్ల టీ 20 కేటగిరీలో దీప్తి జివాంజీ 55.06 సెకన్లలోనే పరుగు పూర్తి చేసి గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. కాంస్య పతకం సాధించడంతో దీప్తి స్వగ్రామం వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడలో సంబురాలు చేసుకున్నారు.

మావోయిస్టు అగ్రనేత జగన్ మృతి

- ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో నేలకొరిగిన తొలితరం నేత
- ముగిసిన 44ఏళ్ల ఉద్యమ ప్రస్థానం
- స్వస్థలం టేకులగూడెంలో విషాదఛాయలు
- 1980లో పీపుల్స్‌వార్‌లో చేరిక
- అంచెలంచెలుగా కేంద్ర కమిటీ స్థాయికి..

అక్షరదర్బార్, హనుమకొండ: మావోయిస్టు అగ్రనేత, పార్టీ తొలితరం నాయకుడు మాచర్ల ఏసోబు అలియాస్ జగన్ అలియాస్ దాదా రణదేవ్ ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందాడు. కేంద్ర మిలిటరీ ఇంచార్జ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ బార్డర్ ఇన్చార్జిగా కొనసాగుతున్న రణదేవ్ స్వస్థలం హనుమకొండ జిల్లా కాజీపేట మండలం టేకులగూడెం గ్రామం. 1980వ సంవత్సరంలో పీపుల్స్‌వార్‌లో చేరిన ఆయన అంచెలంచెలుగా ఎదిగారు. కేంద్ర కమిటీలో కీలకస్థాయికి చేరుకున్నారు. ఈ క్రమంలో ఏసోబు పార్టీలో అనేక బాధ్యతలు నిర్వహించారు. పలు ఎన్ కౌంటర్ల నుంచి తప్పించుకున్నారు. తాజాగా బీజాపూర్, దంతెవాడ సరిహద్దులో మంగళవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో రణదేవ్ మృతి చెందినట్లుగా దంతవాడ ఎస్పీ బుధవారం తెలిపారు. రణదేవ్ భార్య మాచర్ల లక్ష్మక్క గతేడాది అనారోగ్యంతో మృతి చెందింది. రణదేవ్ మరణంతో ఆయన స్వస్థలం టేకులగూడెంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. ఛత్తీస్‌గఢ్ నుంచి టేకులగూడెంకు ఆయన మృతదేహాన్ని తీసుకువస్తున్నట్లు సమాచారం.

మేడారం అడవుల్లో సుడిగాలి విధ్వంసం

- 500 ఎకరాల్లో నేలకొరిగిన చెట్లు
- ఘటనపై పీసీసీఎఫ్, డీఎఫ్ఓలతో మాట్లాడిన మంత్రి సీతక్క
- లక్ష వరకు వృక్షాలు కూలడంపై విచారణకు ఆదేశం
- అడవిని సందర్శించిన పీసీసీఎఫ్ డోబ్రియల్, ఇతర అటవీ అధికారులు

అడవిలో ధ్వంసమైన భారీ వృక్షాలు

అక్షరదర్బార్, ములుగు: ములుగు జిల్లా మేడారం అడవుల్లో 500 ఎకరాల్లో చెట్లు నేలకొరగడంపై మంత్రి సీతక్క ఆరా తీశారు. రాష్ట్ర సచివాలయం నుంచి పీసీసీఎఫ్, డీఎఫ్ఓలతో టెలిఫోన్లలో మంత్రి మాట్లాడారు. రెండు రోజుల క్రితమే చెట్లు నేలకొరిగిన ప్రాంతాన్ని సీతక్క సందర్శించారు. లక్ష చెట్ల వరకు నేలకూలడం పట్ల మంత్రి విస్మయం చెందారు. ఈ స్థాయిలో అటవీ విధ్వంసం జరగడం పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ములుగు అడవుల్లో సుడిగాలి వల్ల లక్ష చెట్ల వరకు నేలకొరిగాయన్నారు. వందల ఎకరాల్లో నష్టం వాటిల్లిందని తెలిపారు. వృక్షాలు కూలడంపై విచారణకు ఆదేశించామన్నారు. డ్రోన్ కెమెరాల సహాయంతో జరిగిన నష్టాన్ని అంచనా వేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. అడవిలో సుడిగాలి వచ్చింది కాబట్టి ప్రాణనష్టం జరగలేదన్నారు. ఈ సుడిగాలి గ్రామాల్లో సంభవించి ఉంటే పెను విధ్వంసం జరిగేదన్నారు.

తల్లుల దయ వల్లే..

సమక్క సారలమ్మ తల్లుల దయ వల్లే సుడిగాలి ఊర్ల మీదకు రాలేదని మంత్రి సీతక్క అన్నారు. తల్లుల దీవేనతోనే ప్రజలకు సురక్షితంగా బయటపడగలిగారన్నారు. చెట్లు నేలకూలడంపై కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్రం నుంచి పరిశోధన జరిపించి కారణాలు గుర్తించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. అటవీ ప్రాంతంలో చెట్లను పెంచేలా ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని సీతక్క విజ్ఞప్తి చేశారు.

మీ శ్రమకు సెల్యూట్

- తాళ్లపూసపల్లి- ఇంటికన్నె మధ్య రైల్వే ట్రాక్ పునరుద్ధరణ
- మూడు రోజులపాటు రేయింబవళ్లు శ్రమించిన రైల్వే అధికారులు, సిబ్బంది
- ట్రయల్ రన్ పూర్తి .. యథావిధిగా రైళ్ల రాకపోకలు

అక్షరదర్బార్, మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లాలోని తాళ్ల పూసపల్లి – ఇంటికన్నె స్టేషన్ల మధ్య రైల్వే ట్రాక్ పునరుద్ధరణ పనులు పూర్తయ్యాయి. భారీ వర్షాలు, వరదలకు ట్రాక్ పూర్తిగా ధ్వంసంకాగా, రైళ్లన్నీ ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. దీంతో హుటాహుటిన రంగంలోకి దిగిన రైల్వేశాఖ అధికారులు, సిబ్బంది వరదకు కొట్టుకుపోయిన ట్రాక్‌ను పునరుద్దరించేందుకు రాత్రింభవళ్లు శ్రమించారు. తాళ్లపూసపల్లి 432 కిలోమీటర్ వద్ద వందలాది మంది మూడు రోజులపాటు కష్టపడి మరమ్మతు చేశారు. అత్యంత వేగంగా ట్రాక్ పనులు పూర్తిచేసి కార్మికులు, అధికారులు రికార్డు సృష్టించారు. ఈక్రమంలోనే బుధవారం ట్రాక్‌పై అధికారులు ట్రయల్ రన్ విజయవంతంగా నిర్వహించారు. కేసముద్రంలో ఆగివున్న సంఘమిత్ర ఎక్స్‌ప్రెస్‌ను వరంగల్ వైపు పంపించారు. దీంతో విజయవాడ – కాజీపేట మార్గంలో రైళ్ల రాకపోకలు యధావిధిగా కొనసాగుతున్నాయి.

బ్రిడ్జిని ప్రారంభించిన ఎమ్మెల్యే

టేకుమట్ల - రాఘవరెడ్డిపేట మధ్య వాగుపై వంతెన పున:నిర్మాణం

అక్షరదర్బార్, టేకుమట్ల: భూపాలపల్లి జిల్లాలో టేకుమట్ల – రాఘవరెడ్డిపేట గ్రామాల మధ్య చలివాగుపై పున:నిర్మాణమైన హై లెవల్ వంతెనను బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు టేకుమట్ల – రాఘవరెడ్డిపేట వంతెన పిల్లర్లు కుంగినట్లు తెలిపారు. రూ.4.70 కోట్లతో యుద్ధప్రాతిపదికన వంతెన పున:నిర్మాణ పనులను చేపట్టినట్లు తెలిపారు. వంతెన అందుబాటులోకి రావడంతో టేకుమట్ల మండలంలోని సుమారు పది గ్రామాల ప్రజలకు మార్గం సుగమమైనట్లు తెలిపారు.

చెక్కులు అందజేత

మండలంలో 15 మంది లబ్ధిదారులకు రూ.15,01,740 విలువ గల కళ్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమాల్లో ఆర్ అండ్ బీ ఈఈ వెంకటేశ్వర్లు, అధికారులు పాల్గొన్నారు.

జవాన్ కు జేజేలు..

- డప్పు చప్పుళ్లు, పూల వర్షంతో ఊరేగింపు
- ఇబ్రహీంపట్నంలో పండుగ వాతావరణం
- స్వగ్రామంలో వీర జవాన్ శ్రీనివాస్ కు ఘనస్వాగతం
- 2006-24 వరకు దేశ వ్యాప్తంగా వివిధ విభాగాల్లో సేవలు
- జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం వాసి శ్రీనివాస్ కు పలు పురస్కారాలు

అక్షర దర్బార్, జగిత్యాల: దేశ రక్షణలో భాగం పంచుకోవాలనే లక్ష్యంతో ఉన్నత చదువులు చదువుతూ ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ లో పాల్గొని టెక్నికల్ సోల్జర్ గా ఎంపికై దేశ నలుమూలల్లో దేశ భద్రత కోసం వృత్తిరీత్యా ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొని ఔరా అనిపించుకున్నాడు భారత జవాన్ శ్రీనివాస్. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నంకు చెందిన రాగుల మల్లవ్వ లక్ష్మణ్ దంపతుల కుమారుడు రాగుల శ్రీనివాస్ ఉన్నత చదువులు చదివి దేశానికి కాపలాగా ఉంటూ సేవా చేయాలని 2006 సంవత్సరంలో సికింద్రాబాద్ లో జరిగిన ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ లో పాల్గొని టెక్నికల్ సోల్జర్ గా ఎంపికైయ్యాడు.2007 వరకు మహారాష్ట్రలోని నాసిక్ వద్ద శిక్షణ పొందిన శ్రీనివాస్ 2007 నుండి 2009 వరకు మొట్టమొదటి విధులను దేశంలోనే కీలకమైన రాష్ట్రం పంజాబ్ లో నిర్వహించాడు. 2009 నుండి 2012 వరకు దేశ శిఖరాగ్రమైన శ్రీనగర్ లో సమర్థవంతంగా విధులు నిర్వర్తించారు. 2012 నుండి 2015 వరకు పశ్చిమ బెంగాల్ లోని కోల్ కతా నగరంలో ఎన్ సీసీ విధుల పట్ల సేవలు చేశాడు. 2015 నుండి 2017 వరకు పంజాబ్ రాష్ట్రంలోని భటిండాలో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరచి నాయక్ గా పదోన్నతి పొందాడు. ఈ క్రమంలో 2018 నుండి 2020 వరకు దేశానికి అత్యంత కీలకమైన జమ్ము కాశ్మీర్ లోని రాష్ట్రీయ రైఫిల్ లో తన విద్యుక్త ధర్మాన్ని నిర్వహించి ఆపరేషన్ రక్షక్ లో పాల్గొన్నారు. 2020 సంవత్సరం నుండి 2023 వరకు మళ్లీ పంజాబ్ లోని భటిండాలో తన సేవలను కొనసాగించి,2023,జూన్ 1 నుండి ఆగస్ట్ 31,2024 వరకు ఈశాన్య రాష్ట్రాల్లకు ముఖద్వారమైన అసోం లో విధులు నిర్వహించిన ఆయన నాయక్ గా పదవీ విరమణ పొందాడు. కాగా శ్రీనివాస్ తండ్రి లక్ష్మణ్ ఎస్ఆర్ఎస్పి లష్కర్ గా విధులు నిర్వహిస్తుండగా తల్లి మల్లవ్వ, భార్య ఆశాజ్యోతి తెలుగు భాషలో పోస్ట్ గ్రాడ్యుయేట్ పట్టా పొందిన విధ్యవంతురాలు కాగా కూతురు కృతిక 9 వ తరగతి కుమారుడు కృతిక్, 5వ తరగతి చదువుతున్నారు.ఈ నేపథ్యంలో ఒక జవాన్ గా ఎంపికై అత్యుత్తమ కీలక పదవుల్లో ఉన్నత సేవలు అందించిన శ్రీనివాస్ పదవీ విరమణ పొంది తన సొంత స్వగ్రామం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం చేరుకోగా ఆయన బాల్య మిత్రులు, గ్రామస్తులు,కుటుంబ సభ్యులు సంగీత వాయిద్యాలతో ఘనంగా స్వాగతించారు.అలాగే ఆయనను పలువురు బాల్య మిత్రులు,గ్రామస్తులు పూల మాలలు,జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బాల్య మిత్రులు ప్రవీణ్,సతీష్,శ్రీదర్,రాజు,రమేష్,రాకృష్ణారెడ్డి,శ్రీశైలం,లక్ష్మణ్,మోహన్,సుధాకర్,నవీన్,గ్రామస్తులు,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

బైక్ ఊరేగింపుగా వస్తున్న గ్రామస్తులు

కుటుంబ సభ్యులతో జవాన్ శ్రీనివాస్

ఓపెన్ కాస్టులో నిలిచిన వర్షం నీరు

వర్షాలతో ఓపెన్ కాస్టులో నిలిచిన బొగ్గు ఉత్పత్తి

అక్షర దర్బార్,భూపాలపల్లి: భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షం కారణంగా నాలుగు రోజులుగా ఓపెన్ కాస్ట్ గనుల్లో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. భూపాలపల్లి కేటీకే 2, కేటీకే 3, తాడిచర్ల ఓపెన్ కాస్ట్ లో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. గనుల్లోకి వరద నీరు చేరడంతో 24 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడగా, రూ.8 కోట్ల నష్టం వాటిల్లినట్లు అధికారులు తెలిపారు. తాడిచెర్ల ఓపెన్ కాస్ట్ లో వరద నీరు చేరడంతో మూడు రోజులుగా నాలుగువేల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రెండు లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి వెలికితీత పనులు నిలిచిపోయాయని అధికారులు తెలిపారు.

వర్షాలకు 1200 ఎకరాల్లో పంట నష్టం..

జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో చాలా చోట్ల పంటలు నీట మునిగాయి. సుమారు 1200 ఎకరాల్లో పంటలు దెబ్బ తిన్నట్లు అధికారులు తెలిపారు. అందులో 1100 ఎకరాల్లో పత్తి పంట, 160 ఎకరాల్లో వరి పంట దెబ్బతిన్నట్లు వ్యవసాయశాఖ అధికారులు తెలిపారు. కష్టపడి అప్పులు తెచ్చి పంట వేస్తే ఇప్పుడు నీటి పాలైందని అన్నదాతలు వాపోతున్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పంట అంత నీట మునిగుందని వాపోతున్నారు. గత మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు పత్తి, వరి, మొక్కజొన్న, మిర్చి పంట కు నష్టం వాటిల్లందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా కౌలు రైతులకు అపారనష్టం కలిగిందని పేర్కొన్నారు. ఇప్పటికైనా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నదాతలు కోరుకుంటున్నారు.

భయం గుప్పిట్లో బస్వాపూర్!



- ఆరు రోజులు గడుస్తున్నా దొరకని దొంగలు
- పోలీసులకు సవాల్ గా మారిన కేసు
- సోషల్ మీడియాలో ఫేక్ ఫోటోలు చక్కర్లు
- కీలకంకానున్న టవర్ డంప్ సిగ్నల్స్
- నైట్ పెట్రోలింగ్ వైఫల్యంతోనే చోరీలని విమర్శలు

అక్షర దర్బార్, కాటారం: దోపిడీ దొంగల భయంతో కాటారం మండలంలోని బస్వాపూర్ గ్రామం బిక్కు బిక్కుమంటోంది. ఇప్పటి వరకు ఎలాంటి ఊళ్లో ఎలాంటి చోరీలు జరగలేదు. గతనెల 29న ముసుగు ధరించిన ముగ్గురు దుండగులు స్వర్ణలత అనే మహిళ గొంతుకోయడమే కాకుండా అడ్డొచ్చిన భర్త తిరుపతిని తీవ్రంగా కొట్టి తాళ్లతో కట్టేసి బంగారం, నగదుతోపాటు బైక్ దొంగలించుకుపోయిన ఘటన జిల్లావ్యాప్తంగా సంచనలం సృష్టించింది. దోపిడీ దొంగలు సృష్టించిన భీభత్సానికి ప్రజలు ఉలిక్కిపడ్డారు. కాగా, దొంగతనం జరిగి ఆరు రోజులు గడుస్తున్నా దొంగలు తప్పించుకు తిరుగుతూ పోలీసులకు సవాల్ విసురుతున్నారు. మంకీ క్యాప్ ధరించిన దుండగులు ఎంచక్కా దొంగలించిన బైక్పైనే పరారైన తీరు విస్మయానికి గురిచేస్తుంది. కాగా బస్వాపూర్ టోల్ ప్లాజా వద్ద సీసీ కెమెరాలను పరిశీలించగా మంకీ క్యాప్లు ధరించే పరారయినట్లు పోలీసులు నిర్ధారణకు వచ్చినట్లు సమాచారం.

తెలిసిన వాళ్ల పనేనా?

బస్వాపూర్లో దొంగలు వ్యవహరించిన తీరు చూస్తే తెలిసిన వాళ్ల పనేనా...? అనే అనుమానాలు కలుగుతున్నాయి. దోపిడీ చేస్తున్న సమయంలో వచ్చీ రానీ హిందీలో తెలిసిన వ్యక్తుల మాదిరిగా మాట్లాడారని తమ ఇంట్లో ఉండే అన్ని రకాల వస్తువులు, పరిస్థితులు తెలిసిటనట్లుగా వ్యవహరించారని బాధితులు పోలీసుల విచారణలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. అయితే సదరు దంపతులు డీజిల్ అమ్ముతూ కిరాణా షాపును నిర్వహిస్తుండగా ఇసుక లారీ డ్రైవర్లతో పాటు జాతీయ రహదారి మీదుగా వెళ్లే ఇతర ప్రాంతాల ప్రయాణికులు తరుచూ వస్తారని తెలుస్తోంది. ఇంతకు ముందు పరిచయం ఉన్న కస్టమర్లే కొన్ని రోజులుగా రెక్కీ చేపట్టి అదును చూసి దోపిడీకి పాల్పడ్డారని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కుటుంబ పరిస్థితి తెలిసిన వ్యక్తుల ప్రమేయం కచ్చితంగా ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. అయితే దొంగలు భూపాలపల్లి మీదుగా పరారవ్వగా ముగ్గురిలో ఒక దుండగడు భూపాలపల్లికి వచ్చేసరికి బైక్పై లేకపోగా ఇద్దరే పరారయినట్లు తెలుస్తోంది. దీంతో సదరు దుండగుడు చట్టుపక్కల గ్రామానికి చెందిన వ్యక్తిగా పోలీసులు అనుమానిస్తున్నారు.

ఫేక్ ఫొటోలు వైరల్..

బస్వాపూర్లో దొంగతనానికి పాల్పడిన వ్యక్తులు వీరేనంటూ సోషల్ మీడియాలో కొన్ని ఫేక్ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఓ ప్రధాన పత్రికలో అయితే ఏకంగా దోపిడీకి పాల్పడిన వ్యక్తులు వీరేనని కథనాన్ని ప్రచురితం చేసిన తీరు విమర్శలకు దారితీసింది. ప్రధాన పత్రికలో ఫోటోలు రావడమే కాకుండా బయటి వ్యక్తులు అదే ఫోటోలతో వీరే దొంగలంటూ సోషల్ మీడియాలో వైరల్ చేయడం మొదలెట్టారు. దీంతో ఫోటోలో ఉన్న ముగ్గురు వ్యక్తులు పోలీసుల మందుకు వచ్చి మాపై అసత్య ప్రచారం జరుగుతుందని ఫిర్యాదు చేయడం గమనార్హం.